
# సారీ...డియర్

-- సుధీర



**మధులత!**

**ఎంత మంచి పేరు. పేరు సరే ఆమె రూపం ఓ గాడ్!! ఇప్పుడే ఇంత అందంగా వుంది. పదహారేళ్ల వయసులో ఇంకెంత అందంగా ఉండేదో.**

నామట్టుకు నాకు మధులతని చూసిన దగ్గర్నుంచీ మనసు మనసులో ఉండడంలేదు. పిచ్చి పిచ్చి ఊహలెన్నో వస్తున్నాయి. ఇరవై ఏడేళ్ళ నాకు పెళ్ళి కాలేదు. టెర్రస్ మీద వున్న రూంలో నా నివాసం. సమ్మర్ సాయంత్రాలు టెర్రస్ మీద ఒక్కణ్ణే నాలుగు బీరుబాటిల్సూ, ప్యాకెట్ సిగరెట్లుతో సాయంత్రాన్ని గడిపేవాకు ఇప్పుడు అవన్నీ చాలా తక్కువగా ఉన్నాయి. వాటికన్నా మించిన 'కిక్కు' మధులత అందం. ఆ అందాన్ని తనివితీరా ఆస్వాదించాలి ఎలా?

అసలు నేనీ రూంకి షిఫ్ట్‌కాకుండా ఉన్నా బాగుణ్ణు. నా పాత రూం ఓనర్ కూతురు పెళ్ళని నన్ను బజార్నపడేస్తే ఈ రూంకొచ్చి పడ్డాను.

రూం విషయం మాట్లాడ్డానికి వెళ్ళిన రోజు ఎవరో ఒకాయన సుమారు అరవై ఏళ్ళుంటాయేమో! దగ్గుతూ నాకు ఈ రూం డిటేల్సు చెప్పాడు. అతను అలా నాన్‌స్టాప్‌గా దగ్గుతూ మాట్లాడుతుంటే ఇక రెంట్ గురించి అట్టే మాట్లాడలేక పోయాను. వెంటనే అడ్వాన్స్ ఇచ్చేసి, ఈ ఇంట్లో మీరొక్కరేనా? అనడిగాను. ఆయన నా ప్రశ్నకు నన్ను తినేసాలా చూసి డబ్బు తీసుకుని లోపలికెళ్ళిపోయాడు.

అప్పుడర్థంకాలేదు నాకు. రూంలో సామాను షిఫ్ట్‌చేసి, ఆరోజు సాయంత్రం ఆఫీసు నుంచి నేరుగా కొత్తరూంకొచ్చాను.

మెట్లెక్కుతుంటే కింద గాజుల చప్పుడు వినిపించింది.

క్యాజువల్‌గా చూశాను. అంతే... ఒట్టు.. నా గుండె కదల్లేదు. చామనఛాయ రంగు... చెంపల మీద మామూగు వెంట్రుకలు, గుండెలవిసిపోయే గుండెలు. చేతుల మీద కూడా సన్నని వెంట్రుకలు. ఎర్రచీరె కట్టిందేమో నడుం వంపు అద్భుతంగా మెరుస్తూ కనిపించింది. ఆ నడుంకి ఒకే ఒక మడత.. ఆ మడతలో చిన్ని చెమట ధార. పాపం.. ఆ చిన్న మడత మాత్రం అంత బరువుల్ని ఎలా మోయగలదు. అని ఓ క్షణం అనిపించినా, వెంటనే అంతటి మహోన్నతమయిన బరువుల్ని మోస్తున్నందుకు ఆ సన్నటి నడుం రాల్చే ఆనంద భాష్పాలుగా ఆధార నాకనిపించింది.

'మీరేనా.. పైకి వచ్చిందీ?' గిన్నెలో కడిగిన బియ్యపునీళ్లను చెట్లకు పోస్తూ అడిగిందామె.

'ఆ... అవును' తడబడ్డాను. నా తడబాటుకి కాసింత గర్వంగా నవ్వింది.

మరో షాక్.

నాకు వంటిమీద సన్న ఉన్న అమ్మాయిలంటే బోలెడంత ఇష్టం. ఈమెకీ కూడా వంటిమీద సన్నే.

ఏదో తెలీని కన్ఫ్యూజన్. గందరగోళంగా... చిక్కుచిక్కుగా.. మెదడంతా బూజు పట్టినట్టు తీగలు తీగలుగా.. ఇంద్రధనుస్సు డెబ్బైరంగుల్లో కనిపిస్తున్నట్టుగా ఏమిటో ఓ మైకంలో పడుచుకుంటూ రూం చేరాను. వయసు ముప్ఫై ముప్ఫై అయిదు మధ్యన ఉంటుందేమో. ఇంతకీ ఆమె ఎవరూ? ఓనరా? ఓనర్ చుట్టమా? లేక పుట్టింటికి చూట్టానికి వచ్చిన ఓనర్ కూతురా? ఆ ఆలోచనతో ఉండగానే వెంట తెచ్చుకున్న రెండు బీర్లు (వెలా ఇరు అందుకే నాలుగు నించి రెండు కొచ్చాయి) వేడిగా అయిపోయాయి. నా వళ్ళులాగే!

ఇక చేసేది లేక వాటినే తాగుదామని టేబుల్ దగ్గరకెళ్తున్నాను. తలుపు చప్పుడయింది.

సెకండ్ థాట్ రాలేదు.

వచ్చింది 'ఆమె'.

చెప్పొద్దూ... నేను సరీ అనాకారిని కాను. అయిదాడుగులా ఎనిమిది అంగుళాలు ఎత్తూ, దీనికి తగ్గట్టు లావు. నల్లటి శరీరమైనా మెరుపుంటుందని చాలా మంది (ఫ్రెండ్సంటుంటారు).

అఫ్‌కోర్స్. నా పర్సనాల్టీ చూసి తన్మయత్వరాలై రాదు కానీ, ఎందుకో వచ్చింది మాత్రం ఆమేనని హండ్రెడ్ పర్సెంట్ నమ్మకం.

మరోసారి తలుపుచప్పుడయింది.

తలుపు తీశాను.

నా ఊహ కరెక్ట్.

ఎదురుగా ఆమె..

మెగాస్లీవ్స్ బ్లౌజ్. లైట్ కలర్ బ్లూ శారీ. ఆమె చీరకట్టిందనే కన్నా చుట్టిందనడం బెటర్. అంత లూజుగా. సరిహద్దులన్నీ స్పష్టంగా కనిపించే 'అట్లాస్'లా ఉందామె శరీరం.

'లోనికి రావచ్చా...'

కంగుతిన్నాను.

'ష్యూర్..' చేతిలో సిగరెట్ మూలకు విసిరాను.

విసిరిన వైపు చూసింది ఆమె అక్కడ ఇంకా ఇరవై ముప్ఫై తాగేసిన సిగరెట్ ఫిల్టర్లున్నాయి. పటివైపు చూసి ముక్కుమీద చూపుడువేలితో సుతారంగా రుద్దుకుంది.



మెగాస్లీవ్స్ బ్లౌజ్. లైట్ కలర్ బ్లూ శారీ. ఆమె చీర కట్టిందనే కన్నా చుట్టిందనడం బెటర్ అంత లూజుగా సరిహద్దులన్నీ స్పష్టంగా కనిపించే 'అట్లాస్'లా ఉందామె శరీరం.

'సారీ... క్లీన్ చేయలేదు. పైగా రూం షిఫ్ట్ చేసేప్పుడు యాష్‌ట్రేతో సహా తెచ్చాను. అందులో యాష్‌ని కూడా తెచ్చాను. అందుకే ఇన్ని...'

నవ్వింది.

'గాడ్' బయటకే అనేశాను.

'ఏమిటి?' అంది ఆశ్చర్యంగా.

'ఆడవాళ్ళకి అందంలో ఎన్ని ప్లస్ పాయింట్లుంటాయో అన్నీ మీకే వున్నాయి. ఇందాక వంటిమీద సన్న చూశాను. ఇప్పుడు మీరు నవ్వుతుంటే బుగ్గన పడే సొట్ట చూస్తున్నాను.'

(సర్లేదే. నేనూ రొమాంటిగ్గా మాట్లాడగలుగుతున్నానూ..)

'అడ్వాన్స్ ఎవరికిచ్చారు?'

నా కాంప్లిమెంట్‌కి బదులివ్వకుండా కొంచెం సీరియస్‌గానే అడిగింది.

అమ్మాయిలు ఇలా డబ్బు గురించీ, అద్దెలు గురించీ మాట్లాడ్డం నాకు నచ్చని విషయం. ఎంచక్కా అందంగా కనపడితే చాలు. ఊరికే ఈ బిజినెస్సులెందుకటా? మూడ్ పాడుచేయడానికి తప్పితే.

'ఏమిటి.. ఆలోచిస్తున్నారూ. అసలు అడ్వాన్స్ యివ్వలేదా ఏంటి?'

'ఎవరో.. ఒకాయనకిచ్చానండీ. మీకేమవుతారో తెలీదు. ఆయనే మూణ్నెళ్ల అడ్వాన్స్ నాలుగు వేల అయిదొందలు తీసుకున్నారు' లెక్కలతో సహా చెప్పేశాను.

ఆమె మొఖంలో చిరాకుతో కూడిన నిస్పృహ.

'కూర్చోవచ్చా..' అంది మంచంవైపు చూపిస్తూ.

'విత్ ప్లెజర్' అన్నాను.

చూడండీ.. ఆయన మా ఆయన'

('యురేకా.. తంతే బూరెల బుట్టలో పడ్డాను')

ఆయనకి టి.బి. అయినా తాగుడూ, సిగరెట్లు మానడు. ఈ రెంటికి డబ్బులు ఇవ్వను. అందుకే ఇలా.. అద్దె డబ్బులనీ, అడ్వాన్సులనీ ముందుగానే తీసేసుకుంటారు. నేనే ఈ అద్దె డబ్బులలో సంసారాన్ని ఈదాలి. ఇప్పుడాయనకి ఇచ్చేశారు కదా. ఇక ఈనెల ఎలా చేయాలో అర్థంకావడం లేదు'

అంది కొంగుతో మొఖం తుడుచుకుంటూ.

'సారీ.. మేడమ్'

'నన్ను మేడమ్ అని నా వయసు పెంచకండి' ఏడుపులోనే రోషంగా అందామె నా వైపు చూస్తూ.

ఆ ఎక్స్‌ప్రెషన్ చూశాక అమాంతం నా చేతుల్లోకి ఆమెని తీసుకోవాలనిపించింది.

'ఓ.కె. మీరేమీ అనుకోనంటే.. మీ వారికిచ్చిన ఎమౌంటే మళ్ళీ ఇప్పుడు మీకు అడ్జస్ట్‌చేస్తాను' అన్నాను.

'వద్దులెండి. మీకూ కష్టమే' అంది.

'భలే వారే. మీ అంత అందగత్తె కష్టాల్లో వుంటే మా యాభై ఎకరాల నిమ్మతోటని కూడా వంద రూపాయలకు అమ్మేస్తాను' అన్నాను ఆవేశంగా.

'యాభై ఎకరా నిమ్మతోట' అన్నదాన్ని వత్తిపలగానే ఆమె కళ్లల్లో చిన్న మెరుపు గమనించి గర్వంగా నవ్వుకున్నాను.

బ్యాగ్‌లోంచి డబ్బుతీసి ఆమెకిస్తూ గుడ్‌నైట్' అన్నాను. ఆమెకు డబ్బులిస్తున్నప్పుడు కింద తొలిగిన పైట అంచున దాగివున్న 'నాభి' నన్ను మరింత కలవరపరచింది.

అసలు సెక్స్‌ఫీల్ చీరలోనే వుందని మరోసారి గట్టిగా నిర్ణయించుకున్నాను.

'మీరు చేసిన సాయానికి కృతజ్ఞతగా ఈరోజు భోజనం నాచేతి వంట తినాలి.' అంది.

నేను బయట భోంచేసి వచ్చిన విషయాన్ని తొక్కిపెట్టి సరే' అన్నాను.

రాత్రి పదయింది.

టేబుల్‌మీద వున్న బీర్లు తాగేసి రూం బయట మంచం వేసుక్కూర్చున్నాను.

గజ్జెలు మెట్లెక్కుతున్న శబ్దం వినగానే నా మనసు దూదిపింజంలా అయింది.

హాట్‌ప్యాక్‌లో ఆమె భోజనం తెచ్చి. మంచం మీద పెట్టింది.

అలాగే నిలబడి వుంది.

'కూర్చోండి' అన్నాను.

బీర్ వాసన బయటకు రాకుండా.. వెధవది తాగిన తరువాత వాసన వచ్చేట్టు ఎందుకుండాలో.

మంచం అంచున కూర్చుంది. హాట్‌ప్యాక్ మూతతీశాను. ఘుమఘుమలాడిపోయే మటన్ కర్రీ, రైస్.. మళ్ళీ మూత పెట్టేశాను.

'ఏమిటి... వెజిటేరియనా?' అంది కంగారుగా.

'ఛ... లేదండీ... ఊరికే చూశాను' అన్నాను.

'అవునూ. మీ ఆయనకి మీకంటే వయసెక్కువనుకుంటాను' అన్నాడు.

నాకులాంటి అంటీలను టాకిల్‌చేసే అనుభవం కాస్తో కూస్తో వుంది.

ఏం మాట్లాడలేదామె.

'సారీ... అనవసర విషయాలు మాట్లాడాననుకుంటా' అన్నాను.

ఈసారి సమాధానం రాలేదు.

తలెత్తి చూశాను. ఆమె ఏడుస్తోంది.

'అరె.. ఎందుకు..'

ఆమె ఆపలేదు.

ఈసారి వణికే చెయ్యితో ఆమె తలమీద చేయివేశాను.

అంతే.. చప్పున నా గుండెలమీద వాలిపోయింది.

అలాగే ఉండిపోయి తాను రెండో భార్యగా ఎలా వచ్చిందీ.. ఎన్ని కష్టాలను భరిస్తుందీ అన్నీ ఓ పక్కా ఫార్ములా తెలుగు సినిమా కష్టాలన్నీ చెప్పకొచ్చింది.

నెమ్మదిగా ఆమె బుగ్గమీద ముద్దు పెట్టుకొని నీ భవిష్యత్తు షూరిటీ కోసం ఇది నా సంతకం అన్నాను.

'ఫర్లేదే...ముద్దు పెట్టుకోగానే కవిత్వం వచ్చేస్తోందీ' అంది.

ఈసారి నవ్వలేదు. ఆమె నడుం మీద చేయివేసి దగ్గరకు లాక్కున్నాను. ఆమె ఎదురు చెప్పలేదు. నెమ్మదిగా నా చేతులు ఆమె జాకెట్ హుక్స్ మీదకెళ్ళాయి. క్షణాల్లో జాకెట్ హుక్స్ తీసేశాను.

'హిట్లర్‌వి నువ్వు' అన్నాను.

ఆమె ఎదవైపు చూస్తూ..

'అదేంటి?' అంది.

లేకపోతే స్వేచ్ఛగా ఉన్నవాటిని అణగదొక్కే నిరంకుశత్వాన్ని 'హిట్లర్' అనే కదా అనాలి అన్నాను.

'ఏయ్..' అంటూ ప్రజాస్వామ్యం అవలంభిస్తే నీ లాంటి వాడికి అంత థ్రిల్ వుండదుగా.. అంది నా షర్టు బటన్స్ తీస్తూ.

అలా తీస్తూ ఆమె చేయి పొరపాటున స్లిప్ అయింది. ఇక క్షణం ఆలస్యం చేయలేదు. ఇద్దరి మధ్యా గాలికాదు మరేదీ చొరబడనంతగా అల్లుకుపోయాం.

ఆ 'సింగిల్ కాట్' ఓ యుద్ధ భూమిగా మారి. పోరాడి పోరాడి అలసిపోయాం.

'థ్యాంక్యూ' అంది నా ఛాతీమీద ముద్దుపెట్టి.

'ఆల్‌వేస్ వెల్‌కమ్ అన్నాను. 'ఆల్‌వేస్' అన్నదాన్ని వత్తి పలుకుతూ.

'ఆఋప్ ఆశ' అంటూ చీర చుట్టుకొని వెళ్ళిపోయింది.

ఇలా ఎన్నో రాత్రులు గడిచాయి.

నెల్రోజుల తర్వాత...

ఉదయానే బద్ధకంగా లేచి రూం తలుపుతీశాను.

చిందరవందరగా వుంది. కంగారుగా నా క్యాష్ బ్యాగ్ చూశాను. ఒక్క పది రూపాయల నోటు, ఒక తెల్లకాగితం వుంది.

వళ్ళంతా చెమటల్లు...

అలాగే ఆ పేపర్‌ని చూశాను.

సారీ డియర్...

పాపం... నన్ను బాగా నమ్మినట్టున్నావ్. అందుకే రాత్రి ఆఫీసు డబ్బు 75 వేలు రూంలోనే వున్నాయని గొప్పగా చెప్పేవ్. ప్లాన్డ్‌గా వళ్ళమ్ముకునే టైపు నేను. నేనే పబ్లిక్ గార్డెన్స్ దగ్గరలో, మరో బ్రోకర్ ద్వారానో నీ దగ్గరకు వస్తే 500 రూపాయలు ఇచ్చేవాడివి. ఇలా చేసినందుకు 75 వేలతో పాటు నీ బంగారు గొలుసు, వాచీ, అల్మారాలో నీ చెల్లెలి కోసం కొన్న 10 వేల పట్టుచీర దక్కాయి. నిజానికి వాడు నా మొగుడు కాదు. నా బ్రోకర్. కంగారు పడకు. టేబిల్ మీద నీ కోసమే మంచినీళ్లు పెట్టాను. తాగు...

మరో ఊరెళ్తున్నాం. నీలాంటి ప్రేమాయకులు ఏ వూర్లోనూ కొదవ కాదుగా.

నీ

మధులత.

లెటర్ చింపేసే ఓపిక్కూడా లేకుండా అలాగే కూచుండిపోయాను. ●

